Adda247 GET IT ON Google Play

LD/702 **2012** Series వర్గము **C**

# TELUGU

**(English & Telugu Versions)**

**Paper – II**

*Time : 150 Minutes* *Max. Marks : 300*

సమయము : *150* నిమిషములు మొత్తం మార్కులు : *300*

---

## INSTRUCTIONS (నిర్దేశములు)

1. Please check the Test Booklet and ensure that it contains all the questions. If you find any defect in the Test Booklet or Answer Sheet, please get it replaced immediately.

   ప్రశ్న పత్రములో అన్ని ప్రశ్నలు ముద్రించబడినవో లేవో చూచుకొనవలెను. ప్రశ్న పత్రములో గాని, సమాధాన పత్రములో గాని ఏదైనా లోపమున్నచో దాని స్థానములో వేరొకదానిని వెంటనే తీసుకొనవలెను.

2. The Test Booklet contains **150** questions. Each question carries **two marks**.

   ప్రశ్న పత్రములో **150** ప్రశ్నలున్నవి. ఒక్కొక్క ప్రశ్నకు **రెండు** మార్కులు కేటాయించబడినది.

3. The Question Paper is set in English and translated into Telugu language. The English version will be considered as the authentic version for valuation purpose.

   ప్రశ్న పత్రము ఇంగ్లీషులో తయారుచేయబడి తెలుగు భాషలోకి తర్జుమా చేయబడినది. సమాధాన పత్రము వాల్యూ చేయునపుడు ఇంగ్లీషు ప్రశ్న పత్రము ప్రామాణికముగా తీసుకొనబడును.

4. The Test Booklet is printed in four (4) Series, viz. [A] [B] [C] [D]. The Series, [A] or [B] or [C] or [D] is printed on the right-hand corner of the cover page of the Test Booklet. Mark your Test Booklet Series [A] or [B] or [C] or [D] in Part C on side 1 of the Answer Sheet by darkening the appropriate circle with Blue/Black Ball point pen.

   ప్రశ్న పత్రము నాలుగు వర్గములలో (Series) అనగా [A] [B] [C] [D] వర్గములలో ముద్రించబడినది. ఈ వర్గములను [A] గాని [B] గాని [C] గాని [D] గాని ప్రశ్న పత్రము యొక్క కవరు పేజీ కుడివైపు మూలలో ముద్రించబడినది. మీకిచ్చిన ప్రశ్న పత్రము యొక్క వర్గము (Series) [A] గాని [B] గాని [C] గాని [D] గాని సమాధాన పత్రము కుడి వైపు పార్ట్ C నందు అందుకోసము కేటాయించబడిన వృత్తమును బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్ నల్లగా రుద్ది నింపవలెను.

   Example to fill up the Booklet Series

   If your Test Booklet Series is **A**, please fill as shown below :

   ● (B) (C) (D)

# Test Prime

***ALL EXAMS, ONE SUBSCRIPTION***

**70,000+ Mock Tests**

**Personalised Report Card**

**Unlimited Re-Attempt**

**600+ Exam Covered**

**Previous Year Papers**

**500% Refund**

**ATTEMPT FREE MOCK NOW**

Adda247 GET IT ON Google Play



***If you have not marked the Test Booklet Series at Part C of side 1 of the Answer Sheet or marked in a way that it leads to discrepancy in determining the exact Test Booklet Series, then, in all such cases, your Answer Sheet will be invalidated without any further notice. No correspondence will be entertained in the matter.***

మీ ప్రశ్న పత్రము యొక్క వర్గమును (*Series*) సమాధాన పత్రము కుడి వైపున పార్ట్ C లో గుర్తించకపోయినా లేక గుర్తించిన వర్గము ప్రశ్న పత్ర వర్గము ఖచ్చితముగా తెలుసుకొనుటకు వివాదమునకు దారితీసేదిగా ఉన్నా అటువంటి అన్ని సందర్భములలో, మీకు ఎటువంటి నోటీసు జారీ చేయకుండానే సమధాన పత్రము పరిశీలింపబడదు (*invalidated*) . దీనిని గురించి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.

5. Each question is followed by 4 answer choices. Of these, you have to select one correct answer and mark it on the Answer Sheet by darkening the appropriate circle for the question. If more than one circle is darkened, the answer will not be valued at all. Use Blue/Black Ball point pen to make heavy black marks to fill the circle completely. Make **no** other stray marks.

ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానములు ఇవ్వబడినవి. అందులో సరియగు జవాబు ఎన్నుకొని సమాధాన పత్రములో ప్రశ్నకు కేటాయించిన వృత్తమును నల్లగా రుద్ది నింపవలెను. ఒక దాని కన్నా ఎక్కువ వృత్తములను నింపినచో, ఆ సమాధానము పరిశీలింపబడదు. వృత్తమును పూర్తిగా నల్లగా రుద్ది నింపుటకు బ్లు/బ్లాక్ బాల్ పాయింట్ పెన్ వాడవలెను. అనవసరపు గుర్తులు పెట్టరాదు.

**e.g.** : If the answer for Question No. **1** is Answer choice (2), it should be marked as follows :

**ఉదా** : ప్రశ్న యొక్క క్రమ సంఖ్య **1** కి జవాబు (2) అయినప్పుడు దానిని ఈ క్రింది విధముగా గుర్తించవలెను :

| | | | | |
|---|---|---|---|---|
| **1** | ① | ● | ③ | ④ |

6. Mark Paper Code and Roll No. as given in the Hall Ticket with Blue/Black Ball point pen by darkening appropriate circles in Part A of side 1 of the Answer Sheet. Incorrect/not encoding will lead to ***invalidation*** of your Answer Sheet.

హాల్ టికెట్‌లో ఇవ్వబడిన ఈ పేపరు యొక్క కోడ్ నంబరును మరియు మీ రోల్ నంబరు సమాధాన పత్రము యొక్క ముందు వైపున పార్ట్ A నందు బ్లు/బ్లాక్ బాల్ పాయింట్ పెన్ సరియైన వృత్తములలో నల్లగా రుద్ది గుర్తించవలెను. అసంబద్ధముగా చేసినా లేక ఎన్కోడింగ్ చేయకపోయినా సమాధాన పత్రము ***పరిశీలింపబడదు.***

Adda247 GET IT ON Google Play




***Example :*** If the Paper Code is **027**, and Roll No. is **95640376** fill as shown below :

***ఉదాహరణ*** : పేపర్ కోడ్ **027** మరియు రోల్ నెం. **95640376** అయినచో క్రింద చూపిన విధముగా నింపుము :


**Paper Code**

**పేపర్ కోడ్**



**Roll No.**

**రోల్ నెం.**



**7.** Please get the signature of the Invigilator affixed in the space provided in the Answer Sheet. An Answer Sheet without the signature of the Invigilator is liable for ***invalidation.***

సమాధాన పత్రములో కేటాయించిన స్థలములో పర్యవేక్షకుని (**Invigilator**) యొక్క సంతకమును పొందవలెను. సదరు పర్యవేక్షకుని సంతకము సమాధాన పత్రములో లేకపోయినచో అది ***పరిశీలింపబడదు.***

**8.** The candidate should **not** do rough work or write any irrelevant matter in the Answer Sheet. Doing so will lead to ***invalidation.***

అభ్యర్థి 'చిత్తుపని' (**Rough Work**) ని గాని మరేదైనా అనవసరపు విషయములను గాని సమాధాన పత్రముపై **వ్రాయరాదు.** అట్లు వ్రాసినచో సమాధాన పత్రము **పరిశీలించకుండా** ఉండటానికి దారి తీయవచ్చును.

**9.** Do **not** mark answer choices on the Test Booklet. Violation of this will be viewed seriously.

సమాధానములను ప్రశ్న పత్రముపై **గుర్తించరాదు.** దీనిని అతిక్రమించినచో తీవ్రంగా పరిగణించబడును.

**10.** Before leaving the examination hall, the candidate should hand over the original OMR Answer Sheet (top sheet) to the Invigilator and carry the bottom sheet (duplicate) for his/her record, failing which disciplinary action will be taken.

పరీక్ష హాల్‌ను వదిలి వెళ్లునపుడు, అభ్యర్థి తన సమాధాన పత్రము ఒరిజినల్‌ని (పైనున్న పత్రము) అక్కడ ఉన్న పర్యవేక్షకునికి (Invigilator) ఇచ్చి, నకలీ (duplicate) సమాధాన పత్రమును (క్రింది పత్రము) తనతో తీసుకొని వెళ్లవచ్చును. ఒరిజినల్ సమాధాన పత్రము తీసుకొని వెళ్లినచో క్రమశిక్షణ చర్య తీసుకొనబడును.

**11.** Use of whitener is prohibited. If used the answer sheet is liable for invalidation.

వైట్‌నర్ వాడుట నిషేధించడమైనది. వాడినచో సమాధాన పత్రము మూల్యాంకన చేయబడదు.

Adda247 GET IT ON Google Play



1. ఏ సంఖ్యా వాచకం తెలుగులో తప్ప తక్కిన ద్రావిడ భాషలలో లేదు?
   (1) నూరు
   (2) రెండు
   (3) తొమ్మిది
   (4) వంద

2. 'సాహిత్య రస పోషణుడు' ఎవరు?
   (1) తిక్కన
   (2) నాచన సోమన
   (3) రామరాజ భూషణుడు
   (4) పెద్దన

3. "మంచి యన్నది మాలయైతే, మాలనేనగుదున్" అన్న వాక్యం దీనిలోది
   (1) కృష్ణపక్షం
   (2) లవణరాజుకల
   (3) పిరదౌసి
   (4) గబ్బిలం

4. ఆంధ్ర సరస్వతికి 'జడకుచ్చులు' సమకూర్చిన కవి
   (1) చేమకూర వేంకట కవి
   (2) గురజాడ
   (3) రాయప్రోలు
   (4) కరుణశ్రీ

5. వసుచరిత్ర కావ్యము అంకితము తీసుకున్న ప్రభువు
   (1) కృష్ణదేవరాయలు
   (2) అళియ రామరాయలు
   (3) తిరుమల రాయలు
   (4) రఘునాథరాయలు

6. 'పుణ్యక వ్రతమును' వర్ణించిన ప్రబంధము
   (1) పారిజాతాపహరణము
   (2) మనుచరిత్ర
   (3) ఆముక్త మాల్యద
   (4) కళాపూర్ణోదయము

7. సరస్వతీ చతుర్ముఖుల ప్రణయగాథ నుండి ఉద్భవించిన కావ్యం
   (1) కథాసరిత్సాగరము
   (2) కళాపూర్ణోదయము
   (3) ప్రభావతీ ప్రద్యుమ్నము
   (4) నీలా సుందరీ పరిణయం

Adda247

Adda247 GET IT ON Google Play



8. 'నిగమశర్మ అక్క'ను సృష్టించిన కవి

(1) శ్రీనాథుడు

(2) కందుకూరి రుద్రకవి

(3) తెనాలి రామకృష్ణుడు

(4) మాదయగారి మల్లన

9. నవ్య కవులలో 'పీరడీ' రచనకు శ్రీకారం చుట్టినది

(1) ఆరుద్ర

(2) రమణ

(3) మల్లారెడ్డి

(4) జరుక్ శాస్త్రి

10. నల దమయంతుల మధ్య రాయబారము నడిపినది

(1) కావ్యనాయిక

(2) నాట్యకత్తె

(3) హంస

(4) చిలుక

11. 'బారిష్టరు పార్వతీశం' నవలా రచయిత

(1) మొక్కపాటి నరసింహారావు

(2) పానుగంటి నరసింహారావు

(3) చిలకమర్తి నరసింహారావు

(4) కూచి నరసింహం

12. 'ఈడి పస్ కాంప్లెక్సు' ప్రధాన విషయంగా వ్రాసిన నవల

(1) అసమర్థుని జీవయాత్ర

(2) చివరకు మిగిలేది

(3) మాలపల్లి

(4) కోనంగి

13. దాంపత్య జీవన మాధుర్యాన్ని వెలువరించిన 'కాంతం' పాత్రను సృష్టించినది

(1) నండూరి సుబ్బారావు

(2) మునిమాణిక్యం నరసింహారావు

(3) చిలకమర్తి లక్ష్మీనరసింహారావు

(4) అడవి బాపిరాజు

14. తెలుగులో తొలి సంకలన గ్రంథం – సకలనీతి సమ్మతము – కూర్చినది

(1) ఏర్చూరి సింగన

(2) మడికి సింగన

(3) నాచన సోమన

(4) కొరవి సత్యనారన

Adda247 GET IT ON Google Play



**15.** 'కవిసార్వభౌముడు' – శ్రీనాథుడేకాక మరో తెలుగు కవి కూడా అతడెవరు?

(1) కాసెసర్వప్ప

(2) తరిగొప్పుల మల్లన

(3) ఎడపాటి ఎర్రన

(4) కూచిమంచి తిమ్మ కవి

**16.** ఆధునిక సాహిత్యానికి 'తొలకరి'ని తెచ్చినది

(1) పుట్టపర్తి నారాయణాచార్య

(2) పురిపండ అప్పలస్వామి

(3) శిష్ట్లా ఉమామహేశ్వర రావు

(4) పింగళి – కాటూరికవులు

**17.** "మొక్కజొన్న తోటలో" గేయ రచయిత

(1) స్థానపతి రుక్మిణమ్మ

(2) సి. నారాయణ రెడ్డి

(3) బసవరాజు అప్పారావు

(4) కొనకళ్ల వెంకట రత్నం

**18.** తెలుగులో వ్యావహారిక భాషోద్యమ కారకుడు

(1) సి.పి. బ్రౌన్

(2) గురజాడ

(3) గిడుగు రామ్మూర్తి

(4) గ్రియర్సన్

**19.** అధికార భాషా సంఘం అధ్యక్షురాలైనది

(1) నాయని కృష్ణకుమారి

(2) పి. యశోదా రెడ్డి

(3) దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

(4) మల్లాది సుబ్బమ్మ

**20.** కద్రువ నాగమాత

(1) అధికార సూత్రము

(2) నిపాత సూత్రము

(3) అర్థ సూత్రము

(4) అన్యథా సూత్రము

**21.** ద్విరుక్తము యొక్క పరరూపము

(1) ఆదేశము

(2) ఆగమము

(3) ఆమ్రేడితము

(4) సంశ్లేషము

**22.** తెనుఁగునకు వర్ణములు

(1) ఏబదియాఱు

(2) నలుబదియాఱు

(3) ఏబది

(4) ముప్పదియాఱు

Adda247 GET IT ON Google Play



23. జ్వాలాముఖి – ఏ కవితాశాఖకు చెందిన కవి?
(1) చేతనావర్త
(2) అభ్యుదయ
(3) దిగంబర
(4) అరసం

24. ప్రాగ్విపశ్చిన్ మతమున రసము వేయిరెట్లు గొప్పది – అన్నది
(1) ఆనందవర్ధనుడు
(2) శ్రీశంకుడు
(3) కుంతకుడు
(4) విశ్వనాథ

25. 'ఆటవెలది'ని ఆశ్రయించిన శతక కవి
(1) బద్దెన
(2) మల్లియరేచన
(3) వేమన
(4) భాస్కరుడు

26. 'ఏగతి రచియించి రేని సమకాలము వారలు మెచ్చరే కదా!' అన్న కవి
(1) రామరాజ భూషణుడు
(2) చేమకూర వేంకట కవి
(3) కూచిమంచి జగ్గ కవి
(4) ముద్దుపళని

27. 'మాలదాసరి కథ' ఏ ప్రబంధములోనిది?
(1) ఇలా పరిణయము
(2) విష్ణుచిత్తీయము
(3) అప్పకవీయము
(4) రావణదమ్మీయము

28. కావ్యహేతువులలో ప్రధానమైనది
(1) అభ్యాసము
(2) ప్రతిభ
(3) పాండిత్యము
(4) అలంకారము

29. దధ్యోదనము ———— లో సంధి.
(1) ఉత్వ సంధి
(2) యడాగమము
(3) గుణ సంధి
(4) యణాదేశము

30. మాండలికాల అధ్యయనానికి భద్రిరాజు కృష్ణమూర్తి గారు తెలుగు నాడును ఎన్ని మండలాలుగా విభజించారు?
(1) ఆరు
(2) నాలుగు
(3) అయిదు
(4) ఎనిమిది

Adda247

Adda247 GET IT ON Google Play



**31.** 'మేఘసందేశం' కావ్యంలోని ఛందస్సు

(1) వసంత తిలకం

(2) మందాక్రాంత

(3) లయగ్రాహి

(4) కవిరాజ విరాజితము

**32.** భారతకథను చెప్పిన సూతుని పేరు

(1) భూరిశ్రవసుడు

(2) ఉగ్రశ్రవసుడు

(3) శ్రుతశ్రవసుడు

(4) సోమశ్రవసుడు

**33.** ఆంగ్ల భాషలోని 'మిత్'కు తెనుగు జానపదవాఙ్మయమున సమానార్థకముగా వాడిన పదము

(1) పురాణ గాథ

(2) పురా గాథ

(3) అద్భుత గాథ

(4) జరిగిపోయిన గాథ

**34.** ఆంధ్రుల జానపద సాహిత్య సేకరణలో జీవితాన్ని వెచ్చించినది

(1) ఆర్వేయస్ సుందరం

(2) నేదునూరి గంగాధరం

(3) జి.యస్. మోహన్

(4) కర్రా అచ్చయ్య

**35.** 'తెలుగు జానపద గేయ సాహిత్యం' ఎవరి రచన?

(1) బిరుదురాజు రామరాజు

(2) నాయని కృష్ణ కుమారి

(3) రావిప్రేమలత

(4) తంగిరాల సుబ్బారావు

**36.** 'హర చూడా హరిణాంక వక్రత' తన కావ్య లక్షణంగా చెప్పినది

(1) పోతన

(2) దగ్గుబాటి

(3) తిమ్మన

(4) శ్రీనాథుడు

**37.** కవిత్వ తత్త్వ విచారము

(1) నవల

(2) ఆలంకారిక గ్రంథము

(3) స్మృతి కావ్యము

(4) విమర్శక గ్రంథము

**38.** 'ఉపధ' అనగా

(1) బహుమానము

(2) తుదివర్ణము

(3) తొలి వర్ణమునకు తరువాతి వర్ణము

(4) తుది వర్ణమునకు ముందు వర్ణము

Adda247

GET IT ON Google Play



39. త్రినేత్రుడు – ఏ సమాసము?

(1) విశేషణ పూర్వపదకర్మధారయము

(2) ద్విగు సమాసము

(3) బహుప్రీహి

(4) ద్వంద్వము

40. 'శారద లేఖలు' రచనతో లేఖా సాహిత్యమును పరిపుష్టము చేసినది

(1) ఆచంటశారదా దేవి

(2) కనుపర్తి వరలక్ష్మమ్మ

(3) స్థానపతి రుక్మిణమ్మ

(4) మల్లాది సుబ్బమ్మ

41. 'కొత్త గబ్బిలం' ఏ ప్రక్రియకు చెందినది?

(1) నవల

(2) కథానిక

(3) నాటిక

(4) కవిత

42. నేను 'విప్లవ ఋషిని విద్రోహకవిని' అని ప్రకటించు కున్నది

(1) బెల్లం కొండరామదాసు

(2) శ్రీ రంగం శ్రీనివాసరావు

(3) శ్రీ రంగం నారాయణ బాబు

(4) తిరునగరి రామాంజనేయులు

43. శుక్లపక్షము ———— రచయిత.

(1) శిష్ట్లా ఉమామహేశ్వరరావు

(2) ఉమాకాన్త విద్యాశేఖరులు

(3) ముద్దు కృష్ణ

(4) అనంత పంతుల రామలింగస్వామి

44. 'కాకికేమి తెలుసు సైకో ఎనాలసిస్? ఆటవెలది ద్విపద కర్తగారు ————' కవిత ఏయిజానికి చెందినది?

(1) డాడాయిజమ్

(2) క్యూబిజమ్

(3) సర్రియలిజం

(4) ఇమేజిజం

45. 'నాదేశం నాప్రజలు' అనే కవిత వ్రాసిన కవి

(1) దాశరథి

(2) సినారె

(3) కాళోజి

(4) శేషేంద్ర

46. 'అగ్ని జల్లి నా అమృతం కురిసినా అందం ఆనందం దాని పరమావధి' – అనే గేయం ఎందులోది?

(1) విశ్వంభర

(2) అగ్నిధార

(3) అమృతం కురిసిన రాత్రి

(4) చిలుకలువాలిన చెట్టు

Adda247 GET IT ON Google Play



47. పోస్టుమోడర్నిజమ్ ప్రభావంతో తెలుగులో కవిత్వం వ్రాసినది
 (1) వేగుంట మోహన ప్రసాద్
 (2) రేవతీ దేవి
 (3) గుంటూరు శేషేంద్రశర్మ
 (4) వేల్చేరు నారాయణ రావు

48. ఆచార్య గంటిజోగి సోమయాజి వ్రాసిన గ్రంథం
 (1) ద్రావిడ భాషలు
 (2) ఆంధ్రభాషా భూషణం
 (3) ఆంధ్రభాషా వికాసం
 (4) ఆంధ్రభాషా చరిత్ర

49. 'ఆంధ్రవిదుషీమణులు ———— రచయిత.
 (1) ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ
 (2) ఆంధ్రశేషగిరి రావు
 (3) నాయని కృష్ణకుమారి
 (4) కొత్త పల్లి వీరభద్ర రావు

50. ఆంధ్ర నాటక పితామహుడు
 (1) కోలాచలం శ్రీనివాస రావు
 (2) బందాకనకలింగేశ్వర రావు
 (3) ధర్మవరము రామకృష్ణమాచార్యుడు
 (4) గిడుగు సీతాపతి

51. చారిత్రక నవలలో ఆంధ్రదేశ చరిత్రను ప్రధానంగా వర్ణించినది
 (1) చిలకమర్తి
 (2) నోరి నరసింహశాస్త్రి
 (3) గోరా
 (4) వీరేశలింగ పంతులు

52. 'పారిజాతాపహరణము'లో సత్యభామ
 (1) స్వాధీన పతిక
 (2) ఖండిత
 (3) విప్రలబ్ధ
 (4) కలహాంతరిత

53. అలంకార శాస్త్రములో 'పాంచాలి' అనగా
 (1) అయిదుగురు భర్తలుగలది
 (2) ఒక దేశము
 (3) ఒక రీతి
 (4) ఒక రాగము

54. శత్రర్థకం – అనగా
 (1) శత్రువును తెలిపే పదం
 (2) వర్తమాన కాలాన్ని బోధించే అసమాపక క్రియారూపం
 (3) వర్తమాన కాలాన్ని బోధించే సమాపక క్రియారూపం
 (4) భవిష్యత్కాల బోధక క్రియారూపం

Adda247 GET IT ON Google Play



**55.** నవ్వులాట – నవ్వులాటగా రూపొందడం

(1) వర్ణాగమం

(2) వర్ణలోపం

(3) వర్ణవ్యత్యయం

(4) వ్యంజనాయామం

**56.** 'లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' – రచయిత

(1) ఎమ్.బి. ఎమెనో

(2) సర్ జార్జి గ్రియర్సన్

(3) రాబర్ట్ కాల్డ్‌వెల్

(4) ఫ్రాన్సిస్‌వైట్ ఎల్లిస్

**57.** తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల తులనాత్మక అధ్యయనం చేసి శ్రీమారేపల్లి రామ చంద్ర శాస్త్రి వ్రాసిన పుస్తకం

(1) దక్షిణ దేశభాషలు – తులనాత్మక పరిశీలన

(2) ద్రావిడ భాషలు – ఒక అధ్యయనము

(3) దక్షిణ దేశ సోదర భాషలు

(4) తెలుగుతోఁబుట్టువులు

**58.** వేయిపడగలను 'సహస్రఫణ్' గా హిందీభాషలోకి అనువదించినది

(1) కర్ణరాజశేఖర రావు

(2) సి.వి. సుబ్బన్న శతావధాని

(3) పి.వి. నరసింహా రావు

(4) కె.వి. గోపాలస్వామి

**59.** కనకాభిషేక గౌరవం పొందిన కవయిత్రి

(1) ముద్దుపళని

(2) రామభద్రాంబ

(3) చంద్రరేఖ

(4) మధురవాణి

**60.** 'తలతో చేస్తాను' – అంటే

(1) చేతులతో చెయ్యను అని

(2) ఆలోచించి చేస్తాను అని

(3) బుఱ్ఱ పెట్టి చేస్తాను అని

(4) భక్తితో చేస్తాను అని

Adda247 GET IT ON Google Play



**61.** తెలుగులో తొలి దండకం

(1) ఆంజనేయ దండకం

(2) ఈశ్వర దండకం

(3) భోగినీ దండకం

(4) సరస్వతీ దండకం

**62.** ఈ క్రింది వానిలో అష్టాదశ పురాణంలో లేనిది

(1) అగ్ని పురాణం

(2) గరుడ పురాణం

(3) బసవ పురాణం

(4) మార్కండేయ పురాణం

**63.** తెనుఁగులో 'తెనే' అంటే

(1) తేనె

(2) మూడుకొండలు

(3) దక్షిణ దిక్కు

(4) తేట

**64.** జానపదాలను తన పాటల్లో పేర్చిన వాగ్గేయకారుడు

(1) రామదాసు

(2) వీరబ్రహ్మం

(3) అన్నమాచార్యులు

(4) కృష్ణమాచార్యులు

**65.** అత్తగారి మీద కథలు వ్రాసినది

(1) లత

(2) రంగనాయకమ్మ

(3) భానుమతి

(4) ఆనందారామం

**66.** 'సినీవాలీ' అంటే

(1) చంద్రుడు

(2) అమావాస్యనాటి సూర్యుడు

(3) అమావాస్యనాటి చంద్రకళ

(4) సినిమాల్లో నటించేవాడు

**67.** ఆంధ్రులు ధరించే 'కమీజు' ఎవరిది?

(1) డచ్చివారిది

(2) పోర్చుగీసు వారిది

(3) పారశీకులది

(4) అమెరికన్లది

**68.** 'బ్యాంక్ చెక్కుల కన్న భామ చెక్కులు మిన్న'– అనే పాదం గల రచన

(1) నవమి చిలుక

(2) ప్రభవ

(3) పంచాంగం

(4) త్వమేవాహమ్

Adda247

Adda247 GET IT ON Google Play



69. వార్తయంద జగము వర్తిల్లుచున్నది – అనే వాక్యం

(1) వార్తాపత్రికలోది

(2) ఆంధ్రభారతంలోది

(3) రామాయణంలోది

(4) నీతిచంద్రికలోది

70. 'పూర్వగాథాలహరి' సంకలన కర్త

(1) బహుజనపల్లి సీతారామాచార్యులు

(2) మాగంటి బాపినీడు

(3) వేమూరి శ్రీనివాసరావు

(4) పురాణపండ రామమూర్తి

71. బ్రౌణ్యం – అంటే

(1) సి.పి. బ్రౌన్ సంకలనం చేసిన నిఘంటువు

(2) బ్రౌన్ మీద వ్రాసిన గ్రంథం

(3) సి.పి.బ్రౌన్ చేసిన అనువాదం

(4) సి.పి. బ్రౌన్ ముద్రించిన గ్రంథం

72. 'చిక్కనవుతున్న పాట'

(1) స్త్రీవాద కవిత్వ సంకలనం

(2) దళిత కవితా సంకలనం

(3) అనుభూతి వాదకవితా సంకలనం

(4) మానవతావాద సంకలనం

73. 'ఈ దేశంలోని ఆడదానికి పళ్ళంతా ముళ్ళుండే రోజు'కై ఎదురుచూసిన కవయిత్రి

(1) జయప్రద

(2) జయప్రభ

(3) జయ

(4) శిలాలోలిత

74. 'కోక' ఆడవాళ్ళు ధరించే వస్త్రంగా అర్థవిపరిణామం చెందడం

(1) సంకేతార్థం

(2) మృదూక్తి

(3) అర్థవ్యాకోచం

(4) అర్థసంకోచం

75. 'వ్యవహార విచ్ఛేదక రేఖలు' ప్రాముఖ్యం గల విభాగం

(1) అనువాదం

(2) అర్థవిపరిణామం

(3) మాండలికాలు

(4) భాష ఆధునీకరణ

Adda247

Adda247 GET IT ON Google Play



76. ఆంధ్ర ప్రబంధాల్లో 'కామశాస్త్రోపాధ్యాయిని' అని పించుకున్నది
(1) రంభ
(2) తిలోత్తమ
(3) కలభాషిణి
(4) వరూధిని

77. 'భిక్షు వర్షీయసి' – అనగా
(1) వర్షంలో బిచ్చగత్తె
(2) ముసలి బిచ్చగత్తె
(3) భిక్షుని వర్షం
(4) రోగిష్టి బిచ్చగాడు

78. ఆధునిక మహిళ భారతదేశ చరిత్రను తిరిగి రచిస్తుంది –అన్నది
(1) చలం
(2) వీరేశలింగం
(3) చిలకమర్తి
(4) గురజాడ

79. 'కృషీవలుని' జీవనాన్ని కవిత్వీకరించిన కవి
(1) బిరుదరాజు రామరాజు
(2) కవికొండల వెంకటరావు
(3) గడియారము వేంకటశేషశాస్త్రి
(4) దువ్వూరి రామిరెడ్డి

80. 'ప్రబోధ చంద్రోదయ' కర్తలు
(1) నందిమల్లయ ఘంట సింగన
(2) ఏర్చూరిసింగన బొప్పరాజు గంగన
(3) కాచవిభుడు విఠలనాథుడు
(4) నంది తిమ్మన ఘంటసింగన

81. ప్రౌఢవ్యాకరణమునకు మరొక పేరు
(1) త్రిలింగ శేషము
(2) లక్షణ పూరణము
(3) త్రిలింగ లక్షణశేషము
(4) త్రిలింగ భాషాలక్షణ శేషము

82. వక్రోక్తి జీవిత కర్త
(1) క్షేమేంద్రుడు
(2) కుంతకుడు
(3) రుయ్యకుడు
(4) మమ్మటుడు

Adda247

Adda247 GET IT ON Google Play



83. కావ్యాత్మ ధ్వని అని ప్రతిపాదించినది

(1) రాజశేఖరుడు

(2) దండి

(3) అవంతిసుందరి

(4) ఆనంద వర్ధనుడు

84. 'అభిజ్ఞాన శాకుంతలము'లో అభిజ్ఞానము అనగా

(1) విశేషమైన జ్ఞానము

(2) వలపు

(3) గుర్తు

(4) మరపు

85. 'కణ్వముని' పాత్ర ఈ నాటకములోనిది

(1) మాళవికాగ్ని మిత్రము

(2) విక్రమోర్వశీయము

(3) అభిజ్ఞాన శాకుంతలము

(4) మాలతీ మాధవము

86. మత్తేభపద్యంలో మొదటి రెండు లఘువులను గురువుగా మారిస్తే వచ్చే పద్యం

(1) ఉత్పలం

(2) శార్దూలం

(3) మత్తకోకిల

(4) తరలం

87. రెండు ఇంద్రగణాలు ఒక సూర్యగణం రెండు ఇంద్ర గణాలు ఒక సూర్యగణం – వరుసగా ఉంటే పద్యం

(1) ద్విపద

(2) తరువోజ

(3) మధురాక్కర

(4) మధ్యాక్కర

88. కంద పద్యంలో యతి

(1) నాల్గు పాదాల్లోనూ ఉంటుంది

(2) రెండు మూడు పాదాల్లో ఉంటుంది

(3) ఒకటి నాల్గుపాదాల్లో ఉండదు

(4) ఒకటి మూడు పాదాల్లో ఉండదు

89. 'రస గంగాధర' రచయిత

(1) విశ్వనాథుడు

(2) జగన్నాథుడు

(3) రంగనాథుడు

(4) రాజశేఖరుడు

90. తెలుగు ఏ ద్రావిడ భాషా కుటుంబమునకు చెందినది?

(1) మధ్య

(2) దక్షిణ

(3) ఉత్తర

(4) పశ్చిమ

Adda247 GET IT ON Google Play



91. 'నిజము నా భాష కర్ణాట భాష' – అన్న కవి

(1) పోతన

(2) కృష్ణ దేవరాయలు

(3) కెంపగౌడ

(4) శ్రీనాథుడు

92. 'మహత్త్వ కవిత్వ పటుత్వ సంపదల'కై పోతన కొల్చినది

(1) అంబ

(2) బ్రహ్మి

(3) దుర్గ

(4) సరస్వతి

93. మహాకవిత్వ దీక్షావిధి నొంది రచన సాగించిన కవి

(1) పోతన

(2) తిక్కన

(3) తిమ్మన

(4) పెద్దన

94. ఆంధ్రకవుల చరిత్ర కర్త

(1) పింగళి లక్ష్మీకాంతం

(2) గురజాడ శ్రీరామ మూర్తి

(3) జి. నాగయ్య

(4) కందుకూరి వీరేశలింగం

95. 'ఆణి ముత్యాలు'

(1) నాటి కౌగుచ్ఛము

(2) కథానికా సంపుటి

(3) మంచి ముత్యాలు

(4) గేయ సంపుటి

96. తెలుగులో తొలినాటకము

(1) మాలతీ మాధవము

(2) మధుకరీ మంజరీయము

(3) మంజరీ మధుకరీయము

(4) మాధవీ మధుకరీయము

97. సాంబశివుడు అంటే

(1) సాంబుడు శివుడు

(2) సాంబుని శివుడు

(3) అంబతో కూడిన శివుడు

(4) సాంబుడితో కూడిన శివుడు

Adda247

Adda247 GET IT ON Google Play



98. 'కీలాపి' అనగా

(1) వీవన

(2) కలలు కలవాడు

(3) కళలు అంటే ఇష్టపడేవాడు

(4) నెమలి

99. నాటకంలో చివరగా పలుకునది

(1) స్వస్తి

(2) మంగళము

(3) భరతవాక్యము

(4) ప్రస్తావన

100. తన రచనలకు ఖండ కావ్యాలని పేరు పెట్టిన కవి

(1) పింగళి

(2) జాషువా

(3) బాపిరాజు

(4) కరుణశ్రీ

101. చిలకమర్తి వారి సుప్రసిద్ధ పౌరాణిక పద్య నాటకం

(1) శ్రీ కృష్ణ తులాభారం

(2) శ్రీ కృష్ణ రాయభారం

(3) గయోపాఖ్యానం

(4) బాలనాగమ్మ

102. భావసంకీర్తనలతో ఆంధ్ర సరస్వతికి 'ఏకాంత సేవ' చేసిన వారు

(1) తిరుపతి వెంకట కవులు

(2) వెంకట రామ కృష్ణ కవులు

(3) వేంకట పార్వతీశ్వర కవులు

(4) కొప్పరపు సోదర కవులు

103. మా కొద్దీ నల్ల దొరతనము – అనే గేయ రచయిత

(1) కుసుమధర్మన్న

(2) గరిమెళ్ల

(3) గోరా

(4) మంగిపూడి వేంకట శర్మ

104. విశ్వనాథ స్థానాపతి రచన

(1) రంగరాయ చరిత్ర

(2) నరపతి విజయము

(3) పద్మనాభ యుద్ధం

(4) రాయ వాచకం

105. 'వడ్ల గింజలు' కథా రచయిత

(1) చింతా దీక్షితులు

(2) శ్రీపాద సుబ్రమ్మణ్య శాస్త్రి

(3) గురజాడ అప్పారావు

(4) మల్లాది రామకృష్ణ శాస్త్రి

Adda247 GET IT ON Google Play



106. ఆంధ్ర వాల్మీకి బిరుదాంకితుడు

(1) వావిలికొలను సుబ్బారావు
(2) విశ్వనాథ సత్యనారాయణ
(3) జనమంచి శేషాద్రిశర్మ
(4) పొట్టి శ్రీరాములు

107. అష్టదిగ్గజకవుల గురించిన ప్రస్తావన గల శాసనము

(1) కనుమలూరు శాసనము
(2) తిప్పలూరు శాసనము
(3) సింహాచల శాసనము
(4) విజయ నగర శాసనము

108. 'పాలేరు నుండి పద్మశ్రీ వరకు' అనే స్వీయ చరిత్ర రచయిత

(1) అక్కినేని నాగేశ్వరరావు
(2) బోయి భీమన్న
(3) దర్శి చెంచయ్య
(4) బాలగంగాధర తిలక్

109. ఆంధ్ర వాఙ్మయంలో 'గల్పికలు' విరివిగా రచించినది

(1) విశ్వనాథ
(2) ఆరుద్ర
(3) కొడవటి గంటి
(4) శ్రీ శ్రీ

110. లింగవచన విభక్తులు లేనిది

(1) సర్వనామము
(2) విశేషణము
(3) నామ వాచకము
(4) అవ్యయము

111. 'సుభద్రా పరిణయం' రాసినది

(1) మొల్ల
(2) తిమ్మక్క
(3) ముద్దుపళని
(4) తరిగొండ వేంకమాంబ

112. తొలి తెలుగు అచ్చ తెనుగు కావ్యము అంకితము పుచ్చుకొన్నది

(1) కృష్ణ దేవరాయలు
(2) రఘునాథరాయలు
(3) ఇభరాముడు
(4) అమీర్‌ఖాన్

113. వాణి నా రాణి అని ప్రకటించిన కవి వ్రాసిన ప్రబంధం

(1) శృంగారమాధవం
(2) రాధామాధవం
(3) బిల్హణీయం
(4) శృంగారశాకుంతలం

Adda247

Adda247 GET IT ON Google Play



**114.** రంగనాథ రామాయణ కర్త

(1) తిక్కన

(2) వాల్మీకి

(3) గోనబుద్ధారెడ్డి

(4) భాస్కరుడు

**115.** 'వలపల గిలక' – అంటే

(1) మంచి గిలక

(2) ద్విత్వాక్షరం

(3) ఆటవస్తువు

(4) రేఫకు చిహ్నం

**116.** ద్రావిడ భాషల పరిగణనము చేసిన మొదటి వారు

(1) గ్రియర్సన్

(2) ఎల్లిస్

(3) బ్రౌన్

(4) కాల్డ్వెల్

**117.** తాలవ్యీకరణ జరిగిన రూపం

(1) చిట్టెలుక

(2) చిలుక

(3) చీమ

(4) పిచుక

**118.** 'బ్రాహుయి' ఏ ద్రావిడ భాషా కుటుంబానికి చెందినది?

(1) ఉత్తర

(2) మధ్య

(3) కేతన

(4) మంచన

**119.** న్యూన ప్రామాణికానికి ఉదాహరణ

(1) అన్నం

(2) భోజనం

(3) కూడు

(4) మీల్స్

**120.** మాండలిక భాషలో నవలలు వ్రాసినది

(1) ఆనందారామం

(2) నోరినరసింహశాస్త్రి

(3) పొరంకి దక్షిణామూర్తి

(4) అక్కిరాజు రమాపతి రావు

Adda247

Adda247 GET IT ON Google Play



121. 'శ్రీవాణీ గిరిజాశ్చిరాయ' అనే నన్నయ' భారతంలోని తొలి శ్లోకం – ఛందస్సు

(1) శ్రీ పదము

(2) మంగళ మహాశ్రీ

(3) శార్దూలము

(4) వసంత తిలకము

122. భాస్కర రామాయణ కర్తలు

(1) నలుగురు

(2) ముగ్గురు

(3) ఇద్దరు

(4) ఒక్కరు

123. నన్నయ ప్రాసఘటితముగా ప్రయోగించిన పదము

(1) తెనుఁగు

(2) తెలుఁగు

(3) తెనుంగు

(4) తెలుంగు

124. తొలి తెలుగు పద్యశాసనం వేయించినది

(1) ఎఱుకల ముత్తురాజు

(2) రాజరాజనరేంద్రుడు

(3) యుద్ధమల్లుడు

(4) పండరంగడు

125. 'తల్లి సంస్కృతంబె యెల్ల భాషలకు' – అని తీర్మానించినది

(1) నన్నయ

(2) తిక్కన

(3) ఎఱ్ఱన

(4) కేతన

126. ఇ, టి, తి – లు

(1) త్రికములు

(2) ఔపవిభక్తులు

(3) విభక్తులు

(4) తిజన్తములు

127. ద్రావిడ భాషలలో లింగ వివక్ష దీనిని బట్టి ఉంటుంది

(1) శబ్దము

(2) అర్థము

(3) వర్ణము

(4) పదము

128. వాఙ్మయమునకు పర్యాయ పదములు

(1) సంగీత సాహిత్యములు

(2) శాస్త్ర సాహిత్యములు

(3) కావ్యనాటకములు

(4) సారస్వత సాహిత్యములు

Adda247 GET IT ON Google Play



**129.** ప్రప్రథమాంధ్ర పురాణము

(1) బసవ పురాణము

(2) ఆంధ్ర పురాణము

(3) మార్కండేయ పురాణము

(4) భాగవత పురాణము

**130.** 'మార్గ-దేశి' – సాహిత్య విభాగాలుగా పేర్కొన్నది

(1) నన్నెచోడుడు

(2) పాల్కురికి సోమనాథుడు

(3) రాజరాజ నరేంద్రుడు

(4) చాళుక్యనృపుడు

**131.** తెలుగులో మొట్టమొదటి స్వతంత్ర కావ్యము

(1) పండితారాధ్య చరిత్ర

(2) ఆంధ్రమహాభారతము

(3) బసవ పురాణము

(4) ఆది పురాణము

**132.** నన్నయ భట్టు

(1) విపులశబ్దార్థ శాసనుడు

(2) విపులార్థ శాసనుడు

(3) విపులశబ్ద శాసనుడు

(4) విపుల భాషాభి శాసనుడు

**133.** నన్నయ భట్టు భారతమును దేనితో పోల్చెను

(1) కల్ప వృక్షము

(2) నందనవనము

(3) పారిజాతము

(4) ఉద్యానవనము

**134.** సుమహావర్గ చతుష్కము

(1) కామక్రోధలోభ మోహములు

(2) ధర్మార్థకామ మోక్షములు

(3) కర్ణశల్య దుర్యోధన దుశ్శాసనులు

(4) ఆకలి దాహము నిద్ర మైథునములు

**135.** శివతత్త్వసార రచయిత

(1) మల్లికార్జున పండితుడు

(2) శ్రీపతి పండితుడు

(3) శ్రీగిరి పండితుడు

(4) పాల్కురికి సోమనాథుడు

**136.** ఉదాహరణ రచనలో ప్రధానమైనది

(1) వృత్తములు

(2) వచనములు

(3) విభక్తులు

(4) తాళములు

Adda247

Adda247 GET IT ON Google Play



137. వృషాధిపశతక కర్త

(1) సోమన

(2) మారన

(3) కేతన

(4) మంచెన

138. రగడచ్ఛందము వాడిన దేశి ప్రక్రియ

(1) శతకము

(2) ద్విపద

(3) ఉదాహరణము

(4) పురాణము

139. దేశి కవితా చార్యుడు

(1) తాళ్ళపాక అన్నమయ్య

(2) యధావాక్కుల అన్నమయ్య

(3) శివదేవయ్య

(4) పాల్కురికి సోమన

140. శిల్పదృష్టిగల తెలుగు కవి

(1) నన్నయ

(2) శ్రీనాథుడు

(3) శ్రీ కృష్ణదేవరాయలు

(4) తిక్కన

141. తిక్కన భారత భాగములను ఏమని పేర్కొనెను?

(1) పర్వమండలి

(2) కావ్యమండలి

(3) దివ్య మండలి

(4) ప్రబంధ మండలి

142. ఉరుతర గద్య పద్యోక్తుల కంటే సరసమై పరగిన జాను తెనుగును పేర్కొన్నది

(1) తిక్కన

(2) శివదేవయ్య

(3) సోమన

(4) నన్నెచోడుడు

143. అరణ్య పర్వశేషము ఎఱ్ఱన కృతమని నిరూపించిన ఛందస్సు

(1) మత్తేభము

(2) మధ్యాక్కర

(3) మత్తకోకిల

(4) మధురాక్కర

Adda247
GET IT ON Google Play



**144.** భగవద్గీత ఏ పర్వములోనిది?

(1) విరాట

(2) సభా

(3) భీష్మ

(4) శాంతి

**145.** మహాప్రస్థానము అనగా

(1) గొప్ప స్థానము

(2) ఎత్తైన ప్రదేశము

(3) సుదీర్ఘమైన యాత్ర

(4) తీర్థయాత్ర

**146.** 'కవిబ్రహ్మ' కల కావ్యమును అంకితమిచ్చినది

(1) మనుమసిద్ధి

(2) మూలఘటిక కేతన

(3) కొట్టరువు తిక్కన

(4) చదలు వాడ మల్లన

**147.** 'తిక్కన శిల్పంపు తెలుగు తోట' అన్నది

(1) ఎఱ్ఱన

(2) విశ్వనాథ

(3) పింగళి

(4) శ్రీనాథుడు

**148.** 'కవిత్రయము' అని మొదట ప్రయోగించిన కవి

(1) మల్లినాథుడు

(2) ఎల్లనార్యుడు

(3) జగన్నాథుడు

(4) శ్రీనాథుడు

**149.** 'విద్ధశాల భంజిక' – తెలుగు అనువాదము

(1) దశకుమార చరిత్ర

(2) నల చరిత్ర

(3) మదాలస చరిత్ర

(4) కేయూర బాహు చరిత్ర

**150.** తెలుగు భాషకు తెలుగులో వ్రాసిన వ్యాకరణము

(1) కవిజనాశ్రయము

(2) ఆంధ్రశబ్ద చింతామణి

(3) ఆంధ్రభాషా భూషణము

(4) అప్పకవీయము

Adda247

Adda247 GET IT ON Google Play



## ROUGH WORK

Adda247